తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాదాద్రి భువనగిరి
మంగళవారం
03 ఫిబ్రవరి 2026
పేజీలు : 8
Follow :

## ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఊరుకోం..

○పేదలకు ఉపాధిని దూరం చేస్తున్న మోడీ ప్రభుత్వం పై గ్రామీణ ప్రజలు తిరగబడాలి

○వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు జల్లెల పెంటయ్య



**రామన్నపేట, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ గ్రామీణ పేదలకు ఉపాధిని దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాన్ని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య పిలుపునిచ్చారు. సోమవారం వ్య.కా.స-సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సుభాష్ సెంటర్ లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్-జి-రామ్-జి చట్టాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష పార్టీల పోరాట ఫలితంగా యుపిఏ-1 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి రాష్ట్రాలకు 40 శాతం వాటా పెంచడంతో ఉపాధి కూలీలకు చేసిన పనికి ఇప్పటికే సకాలంలో వేతనం రాక ఇబ్బంది పడుతున్నారు. మూలిగే నక్కపై తాటికాయ చందంగా ఇప్పుడు మోడీ ప్రభుత్వ తీరుతో ఉపాధి హామీ పథకం పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కొమ్మాయిగూడెం గ్రామంలో ఉపాధి కూలీలతో నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్, సీఐటీయు జిల్లా ఉపాధ్య క్షులు గొరిగే సోములు,మాజీ వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, మండల కమిటి సభ్యులు భావండ్లపల్లి బాల రాజు, శానకొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్,గోగు లింగస్వామి, నాగు నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**సూర్యాపేట(జనంసాక్షి) :** అభివృద్ధిని ఆకాంక్షించి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల నుండి పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ కౌన్సిలర్ కట్కూరి కార్తీక్ రెడ్డి, 17వ వార్డు నాయకులు నరేడ్ల జ్యోత్స్న మల్లయ్య, మాజీ కౌన్సిలర్ సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మతో పాటు పలువురు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల పాలనలో చేసింది శూన్యమని అన్నారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ రాంచంద్రనాయక్, రాష్ట్ర కార్యదర్శి వైవి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జిల్లా నాయకులు ఉప్పల ఆనంద్, మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్, మాజీ జడ్పిటిసి జీడి భిక్షం, మాజీ ఎంపీపీ నెమ్మాది భిక్షం,కీసర వేణుగోపాల్ రెడ్డి, సిరివెళ్ల శబరి తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో గుర్రంపోడ్ ఆర్ఐ



○భూమి వివరాల నమోదుకు రూ20,000 డిమాండ్

○తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన వైనం

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 02(జనంసాక్షి)** భూమి రికార్డుల పునరుద్ధరణ కోసం లంచం డిమాండ్ చేసిన రెవెన్యూ అధికారి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులకు చిక్కారు. నల్లగొండ జిల్లా గుర్రంపోడ్ మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ (ఆర్ఐ) మహమ్మద్ అబ్దుల్ హకీమ్ సోమవారం రూ. 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పటుబడ్డారు. ఉట్లపల్లి గ్రామానికి చెందిన షేక్ గోరేమియా కు సంబంధించిన సర్వే నెం. 225/6లో గల 1.15 ఎకరాల భూమి వివరాలు ఆన్‌లైన్ 1-బి రిజిస్టర్ (ఆర్ ఓ ఆర్ ) నుండి తొలగించ బడ్డాయి. వీటిని తిరిగి పునరుద్ధరించేందుకు అవసరమైన ఫైల్‌ను ప్రాసెస్ చేసి తహసీల్దార్‌కు పంపేందుకు ఆర్ఐ హకీమ్ రూ. 20,000 లంచం డిమాండ్ చేశారు. అంత పెద్ద మొత్తాన్ని ఇచ్చుకోలేక బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారుల సూచన మేరకు బాధితుడు సోమవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 20,000 నగదును ఆర్ఐకి అందజేస్తుండగా, అప్పటికే మాటు వేసిన ఏసీబీ బృందం ఆయనను చుట్టుముట్టి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి నగదును స్వాధీనం చేసుకున్న అధికారులు, అతనికి కెమికల్ టెస్ట్ నిర్వహించగా పాజిటివ్ అని తేలింది.అధికారిక విధులను నిర్వర్తించడానికి లంచం డిమాండ్ చేసినందుకు గానూ హకీమ్‌పై కేసు నమోదు చేసినట్టు రేంజ్ అధికారి జగదీష్ తెలిపారు. నిందితుడిని విచారణ నిమిత్తం హైదరాబాద్‌లోని ఎస్పీఈ ఒ ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానం ముందు హాజరుపరచ నున్నట్లు అధికారులు వెల్లడించారు. అవినీతికి పాల్పడే అధికారులు ఎంతటి వారైనా వదిలేది లేదని ఈ సందర్భంగా ఏసీబీ అధికారులు హెచ్చరించారు.

## రేగా కాంతారావు నీ నోటి దురుసు మానుకో..

### మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 02 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదివారం మణుగూరు పట్టణంలో నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలపై, నాయకుల పై నోటి దురుసు మాటలకు మండల కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్నారు. కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచి బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన రేగా కాంతారావు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. అన్నం పెట్టిన కాంగ్రెస్ పార్టీకే మోసం చేసిన ఘనత రేగా కాంతారావు దని దుయ్యబట్టారు. అనంతరం పినపాక కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి మాట్లాడుతూ మతి భ్రమించి రేగా కాంతారావు మాట్లాడుతున్నాడని, కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్ పార్టీని కాలుతో తన్ని బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన వ్యక్తి ఇప్పుడు నీతులు మాట్లాడడం అవివేకమన్నారు. నోరు ఉందని కాంగ్రెస్ నాయకులను బూతులు తిడితే చూస్తూ ఊరుకోమని, మహిళా కాంగ్రెస్ నాయకులు చీపుర్లతో తరిమి తరిమి కొడతారని మండిపడ్డారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే నాలుక కోస్తామని హెచ్చరించారు. రేగా కాంతారావు బిఆర్ఎస్ పార్టీలో చేరి కబ్జాలు, అక్రమాలు అవినీతి సంపదతో విర్రవీగుతున్నారని, కాంగ్రెస్ పార్టీ తో పెట్టుకుంటే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన నోటి దురుసు మాటలు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బుర్గంపహాడ్ సర్పంచ్ మంద నాగరాజు, పూలపల్లి సుధాకర్ రెడ్డి, సుగుణ, బోడ దివ్య, చోటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు భజన ప్రసాద్, కైపు శ్రీనివాసరెడ్డి, మహమ్మద్ పాషా, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.




## భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మున్సిపల్ అభ్యర్థుల ప్రకటన






**భువనగిరి, ఫిబ్రవరి 2(జనంసాక్షి)** భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన భువనగిరి మున్సిపల్ అభ్యర్థులను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ మరియు భువనగిరి మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మున్సిపల్ కేంద్రం చాలా పెద్దదని భారతీయ జనతా పార్టీ భువనగిరి మున్సిపల్ లో మున్సిపల్ చైర్మన్ గా,వైస్ చైర్మన్ గా భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలుపొందరాణి భువనగిరి పట్టణ 35 వార్డులలో 32 వార్డులకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను ప్రకటించిన అనంతరం పోటీ చేసే ప్రతి అభ్యర్థి గెలుపొంది భువనగిరి పురపాలకపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, జిల్లా మాజీ అధ్యక్షులు పాశం భాస్కర్ , నర్సింగ్ రావు , సుర్వి శ్రీనివాస్ , చందుపట్ల వెంకటేష్ , యాదిరెడ్డి, చందా మహేందర్ గుప్తా, పంచదుల బలరాం, చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్లబండి కృష్ణచారి, బెజ్జంకి రామకృష్ణారెడ్డి, ఇండ్ల సత్యలక్ష్మి, తిరుమలేష్, ఆకుతోట రామకృష్ణ, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంటతడితో పాఠశాలకు పరుగులు

- చిన్నారుల అవస్థలపై ఆవేదన వ్యక్తం
- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వా (లడ్డా)

**బూర్గంపహాడ్ ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గం పహాడ్ మండలం సారపాక శ్రీరాంపురం ఎస్టి కాలనీ పసికందుల అవస్థలు మారేది ఎప్పుడని, కంటతడితో పాఠశాలకు పరుగులు తీస్తున్నారని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వర్లు(లడ్డా) ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పోరాటంతో ఐటిడిఏ పిఓ బి. రాహుల్ కృషితో రోడ్డు సాధించినప్పటికీ ఇంకా లోటుపాట్లతోనే ఉన్న శ్రీరాంపురం కాలనీ గిరిజన పిల్లలు (విద్యార్థులు) ఎన్నో అవస్థలు పడుతూ గిరిజన చిన్నారులు చదువుకునేందుకు సుమారు రెండు కిలోమీటర్లు నడుచుకుంటూ సారపాక ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి మరల తిరిగి రెండు కిలోమీటర్లు నడుస్తూ ఇంటికి రావాల్సిన పరిస్థితి ఉందని వాపోయారు. శ్రీరాంపురం ఎస్టీ కాలనీలో అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లేకపోవడం వల్లనే చిన్నారులు విద్యను అభ్యసించేందుకు అనేక రకాలుగా పాట్లు పడాల్సి వస్తుందని, గతంలో శ్రీరాంపురం ఎస్టి కాలనీలో అంగన్వాడి సెంటర్, ప్రైమరీ స్కూల్, హెల్త్



సెంటర్ కట్టిచ్చేందుకు సిపిఐ పార్టీ నుండి అనేక పోరాటాలు చేయగా ఐటీడీఏ పీవో బి రాహుల్ త్వరలోనే సమస్యలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఆ పనులను పూర్తి చెయ్యకపోవడంతో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వర్లు (లడ్డా) అసంతృప్తి వ్యక్తం చేశారు. తక్షణమే శ్రీరాంపురం ఎస్టీ కాలనీ ప్రజలకు అందించాల్సిన సౌకర్యాలను త్వరగా అందించాలని ముప్వా కోరారు.

# కుమ్మర సంఘం మర్రిగూడెం మండలం

## కన్వీనర్‌గా ఏరుకొండ లింగస్వామి



**మర్రిగూడ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** కుమ్మర సంఘం మర్రిగూడ మండలం కన్వీనర్ గా ఏరుకొండ లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం ఎస్ బి ఆర్ ఫంక్షన్ హాల్ బంగారి గడ్డలోమునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ సిలువేరు సత్తయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామనికి చెందిన ఏరుకొండ లింగస్వామి ని మండల కన్వీనర్ గా ఎన్నుకోవడం జరిగింది, ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, యువత విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఏరుకొండ శ్రీనివాస్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖమ్మంపాటి సత్యనారాయణ, వట్టిపల్లి గ్రామ సర్పంచి శిరసవాడ బిక్షం, ఎరగండ్లపల్లి మాజీ సర్పంచి ఉప్పునూతల బుచ్చయ్య, మర్రిగూడెం మండలం టౌన్ వార్డు నెంబర్స్ అంజమ్మ, కొండూరు నరేష్, మరియు మర్రిగూడ మండలం కుమ్మరి కులస్తులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌లో స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం స్థానిక శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ విద్యార్థులు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జనవరి 28వ తేదీ నుండి జనవరి 31 వరకు నిర్వహించిన సీఎం కప్ లో భాగంగా జనవరి 31వ తేదీన నిర్వహించిన ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబర్చారు. వివిధ విభాగాలలో నిర్వహించిన ఈ పోటీలలో ఎన్.భువనచంద్ర, 600మీ. లో 3వ స్థానం, 60మీ. విభాగంలో 2వ స్థానంను, ఎమ్.యశ్వంత్ 600మీ. లో 3వ స్థానాన్ని గెలుచుకోగా, ఫుట్‌బాల్‌లో ఎస్.కె.అ ఫ్రొజ్, మైఖేల్, అపురూప్‌లు ఫుట్‌బాల్ టీంలో విశేష ప్రతిభ కనబర్చి తమ టీమ్‌కి సీనియర్ మరియు జూనియర్ నిభాగంలో పథమ స్థానాన్ని, ద్వితీయ స్థానాన్ని గెలుచుకొని బహుమతులు పొందడం జరిగినది. ఈ సందర్భంగా స్కూల్‌లో జరిగిన అభినందన సభలో పాఠశాల డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో చదువుతో పాటు విద్యార్థులకు ఆటలలో కూడా పోత్సహించి, ఇలాంటి జిల్లా, రాష్టస్థాయి పోటీలకు పంపడం జరుగుతుందని, ఇలా చేయడం వలన పిల్లల్లో శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం కలుగుతాయని తెలిపారు. అన్ని




రంగాల లో విద్యార్థులు సర్వతోముఖాభివ ద్ధి చెంది అద్భుతమైన ఫలితాలు సాధిస్తున్నారని తెలియజేస్తూ ఈ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని విజేతలను అభినందించారు.

# నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపిన

## మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్



**గుర్రంపోడు ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** గుర్రంపోడు మండలం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎన్.వెంకన్నను మాజీ జడ్పీటీసీ గాలి రవికుమార్ మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గాలి రవికుమార్ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందని, నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకన్న ప్రజలకు న్యాయం చేస్తూ, ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రావులపాటి భాస్కర్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొనుగోటి నర్సింహారావు, శాఖాజీపురం సర్పంచ్ కృష్ణ, మొసంగి మాజీ సర్పంచ్ గోలి వెంకటేశ్వర్లు, శాఖాజీపురం మాజీ సర్పంచ్ పాల్వాయి శ్రీను, కాంగ్రెస్ మండల నాయకులు నామాల సురేందర్, నామాల సురేష్, ఆర్. ఎస్. గౌడ్, ఆడెపు బాబు, అమరవాది నగేష్ పాల్గొన్నారు.

# త్రివేణి స్కూల్ ఎన్సిసి ఆఫీసర్ శ్యాంసింగ్‌కి పదోన్నతి




**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం పట్టణంలో త్రివేణి పాఠశాలకు చెందిన పి ఈ టి అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్( ఏఎన్ఓ) గా విధులు నిర్వహిస్తున్న శ్యాంసింగ్‌కి థర్డ్ ఆఫీసర్ నుంచి సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి లభించింది. ఈ సందర్భంగా 11(టీ) బెటాలియన్ కార్యాలయంలో నిర్వహించిన ర్యాంక్ సెర్మని కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ , కల్నల్‌ూఖ భద్ర మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ యాదవ్ యాదవ్ కలిసి శ్యాంసింగ్ భుజాలపై షోల్డర్ స్టార్స్‌ను అధికారికంగా ధరింపజేశారు. ఈ కార్యక్రమం సైనిక సాంప్రదా యాలు క్రమశిక్షణతో అత్యంత గౌరవప్రదంగా నిర్వహించబడింది . శ్యాంసింగ్ ఎన్సిసి క్యాడేట్ల శిక్షణలో క్రమశిక్షణ, దేశభక్తి,నాయకత్వ లక్షణాల అభివృద్ధికి, అంకితభావంతో సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఈ పదోన్నతి లభించడం గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా త్రివేణి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తోటి పిఈటి మిత్రుడు సెకండ్ ఆఫీసర్ గా పదోన్నతి పొందడం మాకు, మా సంస్థకు,చాలా గర్వంగా ఉందని తెలియజేశారు. స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం శ్రేయోభిలాషులు సెకండ్ ఆఫీసర్ శ్యాంసింగ్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియ జేస్తూ భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

## మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన

## బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి




**గుర్రంపోడు ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి తండ్రి మందడి సదాశివ రెడ్డి ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న పలు వురు బిఆర్‌ఎస్ నాయకులు సోమవారం నాడు నల్లగొండలోని సైదిరెడ్డి నివాసానికి వెళ్లి సదాశివ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మందడి సైదిరెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సదాశివ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో ఆ కుటుంబానికి భగ వంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని నాయకులు ఆకాంక్షించారు. పాల్గొన్న నాయకులు:ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, మునుకుంట్ల రాజేష్ రెడ్డి, వేముల యాదయ్య, మేక రఘుపతి రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మక్కపల్లి గ్రామ సర్పంచ్ ఆం దోళ నశ్రీను, అందుగుల స్వరణ్ , పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు నామినేషన్ల ఉపసంహరణ...

## బరిలో నిలిచేది ఎవరు..?




**చండూరు ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** చండూరు మున్సిపాలిటీ ఎన్నికల సమరంలో నేడు కీలక ఘట్టం చోటుచేసుకోనుంది. నామినేషన్ల దాఖలు పర్వం విజయవంతంగా ముగియడంతో, నేడు అభ్యర్థుల నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ జరగనుంది. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం సాయంత్రానికి ఎన్నికల బరిలో నిలిచే తుది అభ్యర్థుల జాబితాపై స్పష్టత రానుంది.

# చండూరు కాంగ్రెస్ పార్టీకి భారీ రాజకీయ ఎదురు దెబ్బ

- బీజేపీ గూటికి 9వ వార్డు అభ్యర్థి గంజి వెంకటేశం
- 9వ వార్డులో కీలక మలుపు రసవత్తరంగా త్రిముఖ పోరు




**చండూరు ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** చండూరు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్న వేళ అధికార కాంగ్రెస్ పార్టీకి ఊహించని రాజకీయ ఎదురుదెబ్బ తగిలింది. 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ తరఫున బరిలో ఉంటారని భావించిన సీనియర్ నాయకుడు, యువ నేత గంజి దుర్గ వెంకటేశం ఆ పార్టీకి గుడ్ బై చెప్పి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ పరిణామంతో చండూరు స్థానిక రాజకీయాల్లో ఒక్కసారిగా చర్చ మొదలైంది.సోమవారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో గంజి వెంకటేశం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనా మా చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, సీనియర్ నాయకులు నూకల నరసింహారెడ్డి సమక్షంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు. నాయకులు ఆయనను పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.గత కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా ఉన్న వెంకటేశం.. 9వ వార్డు కౌన్సిలర్ టికెట్ (బీఫామ్) ఆశించారు. అయితే చివరి నిమిషంలో టికెట్ దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన కాంగ్రెస్ ను వీడి బిజెపి తరఫున 9వ వార్డు అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.గంజి వెంకటేశం బిజెపి అభ్యర్థిగా బరిలోకి దిగడంతో 9వ వార్డులో పోటీ 'త్రిముఖ పోరు'గా మారింది. స్థానికుడిగా కాలనీ సమస్యలపై అవగాహన ఉండటం, గత కొంతకాలంగా ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తుండటం ఆయనకు ప్రధాన బలం.దీనికి తోడు యువతలో ఉన్న క్రేజ్, సామాజిక వర్గ మద్దతు తనకు కలిసొచ్చే అంశాలని ఆయన ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు కోమటి వీరేశం, తడకమల శ్రీధర్, దోటి కిరణ్, నరేందర్ తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు



**ఖమ్మం, (జనంసాక్షి):** ఇటీవల ఖమ్మం జిఆర్‌పి పోలీస్ పరిధిలో ఖమ్మం రైల్వే స్టేషన్ పరిసరాల్లో గుర్తుతెలియని యాచకుడుని రైలు ఢీ కొట్టింది. జిఆర్‌పి పోలీసులు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో చేర్చగా చికిత్స పొందుతూ మృతి చెందినాడు. మృతదేహాన్ని మార్చురిలో భద్రపరిచినారు. మృతుడి కొరకు ఇప్పటివరకు ఎవరూ రానందున మృతదేహాన్ని అంత్యక్రియలు నిమిత్తం అన్నం ఫౌండేషన్ కి ఖమ్మం జిఆర్పి పోలీసులు లిఖితపూర్వకంగా పత్రం ఇవ్వగా అన్నం ఫౌండేషన్ మార్చురి వద్దకు చేరుకొని జి అర్ పి పోలీస్ వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చురీ నుండి స్వాధీనం చేసుకొని గౌరవప్రదంగా నగరంలోని బల్లేపల్లి వైకుంఠ దామానికి తరలించి అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## పినపాక ఎంపీడీవోగా వెంకటేశ్వరరావు



**పినపాక, ఫిబ్రవరి 02 (జనంసాక్షి):** పినపాక ఎంపీడీవో గా కంటిపూడి వెంకటేశ్వరరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గత మూడు సంవత్సరాలుగా పినపాక ఎంపీవో గా బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయన సోమవారం ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపీడీవోగా పనిచేస్తున్న సంకీర్త్ దీర్ఘకాలిక సెలవు పై వెళ్లడంతో ఆయన జిల్లా కలెక్టర్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు అందజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను కలిశారు.

## అంగరంగ వైభవంగా ప్రభ బండ్ల ఊరేగింపు



**పెన్ పహాడ్, ఫిబ్రవరి 02 (జనంసాక్షి) :** మండల పరిధిలోని చీదెళ్ల గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో భాగంగా రెండవ రోజు సోమవారం గ్రామ సర్పంచ్ వరికల్లు పద్మ శ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ రణబోతు శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షతన ప్రభ బండ్ల ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. రాత్రి వరకు కొనసాగిన ప్రభ బండ్ల ఊరేగింపును చూడడానికి గ్రామ ప్రజలతోపాటు పరిసరప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, దేవాలయ కమిటీ చైర్మన్ లు మాట్లాడుతూ నేడు రాష్ట్ర స్థాయి కోలాట పోటీలు మెడిసిన మెట్ల శివరాం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు చెట్ల ముకుందాపురంలో అమ్మవారి ఊరేగింపు రాత్రి 8 గంటలకు మాధవ్ ఈవెంట్స్ నెల్లూరు వారిచే డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని, ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యడ్ల వెంకటరెడ్డి, వార్డు మెంబర్లు వరికల్లు ప్రవీణ్, గొట్టిపర్తి గోపయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు కంచర్ల లక్ష్మారెడ్డి, కమిటీ సభ్యులు గొట్టిపర్తి మధు ఆర్ఎంపి, మండవ ఉదయ్, రణబోతు మధుసూదన్ రెడ్డి, షేక్ చాంద్ పాషా, అనంతుల ఆంజనేయులు, గొట్టిపర్తి ఆంజనేయులు, మునగలేటి వెంకటేష్, గొట్టిపర్తి గోవిందు, జాల సైదులు, పెద్ద ఎత్తున ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిక్ బస్సుల సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** జెబిఎమ్ ఎలక్ట్రిక్ బస్సులలో పని చేసే డ్రైవర్లను యూనివర్సల్ ఆపరేషనల్ మేనేజర్ వేధింపులకు గురిచేస్తున్నారని పలువురు డ్రైవర్లు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.తమ సమస్యలను తెలియజేస్తే డ్యూటీలు వేయవద్దని, విధులకు రావద్దని అంటున్నారని తెలిపారు. సోమవారం ఆర్టీసి డిపో వద్ద జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డ్రైవర్లకు ఐడి కార్డులు ఇవ్వడం లేదని, వేతనం ఎంత ఇస్తారో చెప్పడం లేదని అన్నారు.తమకు పీఎఫ్ యాడ్ చేయడం లేదని, కనీసం బస్ పాస్ సౌకర్యం కూడా కల్పించడం లేదని వాపోయారు.సూర్యాపేట డిపోలో 79 ఎలక్ట్రికల్ బస్సులకు గాను సుమారు 250 మంది అవుట్సోర్సింగ్ ప్రాతిపదికన డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.చార్టులో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా జూనియర్లకు ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఇది సబబు కాదని అన్నారు.తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

## నిఘా నీడలో ఇంటర్ ప్రయోగ పరీక్షలు



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** ఇంటర్ ద్వితీయ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఈసీ (జిల్లా పరీక్షల కమిటీ) నెంబర్ ధనరాజ్ పరీక్షా కేంద్రం నిర్వాహకులకు సూచించారు. సోమవారం ఆయన కొండమల్లేపల్లి, దేవరకొండలో నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షా కేంద్రాలను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆయన వెంట శ్రీక్రాంతి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, సంగపు వెంకట్ రెడ్డి, చిన్నానాయక్, యర్రమాద గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా ,నిరసన కార్యక్రమం



**చింతలపాలెం (జనంసాక్షి):** చింతలపాలెం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష గట్టి సిట్ అనే దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేసి నోటీసుల ద్వారా విచారణ చేపట్టి ఇబ్బంది పెట్టాలని చూస్తున్న విషయంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై ధర్నా చేసి నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి ధర్నాను ఉద్దేశించి మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన చేతకాక ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ఆరు గ్యారెంటీ స్కీములను తుంగలో తొక్కి రాష్ట్ర పరిపాలనను గాలికి వదిలేసి సింగరేణి బొగ్గు స్కాంమ్ లో 6000 కోట్ల అవినీతికి పాల్పడిన విషయం ప్రజల యొక్క దృష్టిని మరలచడానికి కెసిఆర్ మీద ఏదో ఒక కేసు పెట్టి రాష్ట్రంలో త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎలక్షన్లో అక్రమంగా గెలవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని దీనికి వ్యతిరేకంగా మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేసి ధర్నా నిర్వహించడం జరిగిందని మండల నాయకులు మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతలపాలెం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మోర్తాల వెంకట్ రెడ్డి, చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ పోల్నేడి శ్రీనివాసరావు,మండల నాయకులు షేక్ మై బల్లి,రామ ప్రభాకర్,గోపిరెడ్డి శివారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు గుజ్జుల నరసింహారెడ్డి, ఉసిరికాయల వెంకటేశ్వర్లు, ఆమరబోయిన శ్రీనివాసరావు,ఎర్రబోలు అంకిరెడ్డి ,తోడేటి మహత్యం,కాకునూరి గోవింద రెడ్డి,షేక్ అబ్దుల్లా,కీర్తి లాలయ్య, కందుల శ్రీనివాస్ రెడ్డి,ఎర్రం లక్ష్మారెడ్డి, ఉప్పలపాటి నరేష్, షేక్ రఫీ,షేక్ హుస్సేన్, సాబు, బత్తిని సుబ్బయ్య,పల్లె రమేష్ రెడ్డి, సాతులూరి నరసింహారావు,మేడిశెట్టి నరసింహారావు,వార్డ్ మెంబర్ కారంగుల ముత్యం,తన్నీరు కొండలు,చింతిర్యాల సైదులు, ఎరుపొంగు శ్రీను,చింతిర్యాల శ్రీను, షేక్ షబిల్,నిమ్మల లింగేశ్వరరావు,మునగ లింగరాజు,షేక్ నాగుల్ మీరా,షేక్ అబ్దుల్ లతీఫ్,గూడెపు నానయ్య,దాసు బ్రహ్మం,షేక్ బాజీ,షేక్ అన్వర్,భూక్య ఉపేందర్,అరుణ్, పల్లె బ్రహ్మారెడ్డి, చిన్నబ్బాయి ,వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్



**హాలియా (జనంసాక్షి):** ఆలియా మున్సిపాలిటీ 12 వార్డు చెందిన గుడి పల్లి నాగరాజు కుమార్తె. అనారోగ్యంతో హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విజయాన్ని తెలుసుకొని నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే భగతు సోమవారం నాడు హాస్పిటల్లో బాలికను పరామర్శించి బాలికకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లను కోరారు హాలియా పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం

**మాజీ ఎంపీపీ మండల పార్టీ అధ్యక్షుడు, తాటికొండ సీతయ్య**



**తుంగతుర్తి ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్ల మెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి కావలసిన నిధులు కేటాయించడంలో పూర్తిగా పక్షపాత వైఖరి అవలంబించిందని మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు, సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం మిగతా రాష్ట్రాలకు వేరొక న్యాయం పాటించి పక్షపాత వైఖరి అవలంబించింది అన్నారు, రాష్ట్రానికి కావాల్సిన రావాల్సిన వ్యవసాయరశీగానికి రైల్వే. విమానయానా, రంగాలకు నిధులు కేటాయించ లేదన్నారు, ఉపాధి కల్పనా రంగం లో కూడా సరియైన నిధులు కేటాయించడం లో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రాష్ట్రం నుండి ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు 8 మంది బిజెపి ఎంపీలు ఉన్నప్పటికీ కూడా వారు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిధులు తీసుకురావడంలో పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు , రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలో టిఆర్ఎస్ ఎంపీలను గెలిపిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని అన్నారు,. రాష్ట్రం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర నిధులు రాబట్టడం లో పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు రాష్ట్ర ప్రజలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్ర మాలకు రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు తిరిగి రాష్ట్రం లో కెసిఆర్ ప్రభుత్వం తెచ్చే విధంగా ప్రజలు సమాయాత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లానా యకు లు గుండగాని రాములుగౌడ్. మండల నాయకులు తునికి సాయిలు గౌడ్. గోపగాని రమేష్ గౌడ్. చింతకుంట్ల భాస్కర్ గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

## మారేపల్లిలో వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**శతఘటభిషేకం**

**నేడు తిరు కళ్యాణం... మంగళవారం రథోత్సవం**

**హాలియా ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :** అనుముల మండలం మారేపల్లి గ్రామ ంలోని శ్రీ పద్మావతి అలివేలుమంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిం చడానికి ఘనంగా ఏర్పాటు చేశారు. ఉత్సవాలలో భాగంగా ఆదివారం హోమం, బలిహరణం ,శతఘటభిషేకం ఆలయ అర్చకులు శేషాచార్యులు ఆధ్వర్యంలో వారి బృందం సంప్రదాయ బద్దంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున స్వామి వారి తిరు కళ్యాణం, తలంబ్రాలు, గజవాహన సేవ, గరుడసేవ, అదేవిధంగా మంగళవారం తెల్లవారుజామున హనుమంత సేవ, హోమం, బలిహరణం, ఆరగింపు, రథోత్సవం, నిర్వహిం చడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. 5వ తేదీన నవకలాభిషేకం ,చక్రతీర్థం, ఏకాంతసేవ, పవళింపు సేవ నిర్వహించనున్నట్లు ఈవో నాగిరెడ్డి తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ప్రతిరోజు సమయ అనుకూలంగా నిర్వహించనున్నారు. ఉత్సవాలను తిలకించడానికి భక్తుల అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అదేవిధంగా తిరు కళ్యాణంలో తిరుమల శ్రీనివాసచార్యులు, రంగా లక్ష్మి, కందాల శ్రీనాథ చార్యులు, హరిప్రియ, అదే విధంగా రథోత్సవం రోజు మాజీ సర్పంచ్ గుండెబోయిన వెంకన్న యాదవ్ కవిత దంపతులు అన్నప్రసాదాన్ని భక్తులకు వితరణగా అందజేయనున్నారు. వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల సందర్భంగా ఈ సంవత్సరం దేవాలయ అభివృద్ధికి మారేపల్లి వంశీ, గౌతమ్ దంపతులు 46 తులాల వెండి, కోట్ల వసంత, తిరుమల వెంకటాచార్యులు, కుర్ర సత్యనారాయణ, మంచి కంటి భాస్కర్, రాజయ్య, కోట్ల సూర్య ప్రకాష్, అన్న బీమోజు మధు తదితరులు వివిధ రూపాల్లో స్వామివారి కల్యాణానికి దేవస్థానం అభివృద్ధికి సహకరించినట్లు దేవాదాయ శాఖ వారు తెలిపారు.



## టిపియుఎస్ జిల్లా కార్యదర్శిగా నేలంటి వెంకటేశ్వర్లు



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం టిపియుఎస్ నల్గొండ జిల్లా కార్యదర్శిగా నేలంటి వెంకటేశ్వర్లును ఎంపిక చేసినట్లు టిపియుఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్టెబో యిన శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా టిపియుఎస్ జి ల్లా కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన నేలం టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా సేవలను గురించి నాపై నమ్మకంతో జిల్లా కార్యవర్గం లో అవకాశం కల్పించినందుకు రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఎల్లప్పు డు ముందుంటుందని అన్నారు. నా వంతు బాధ్యతగా ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ంటానన్నారు. అనంతరం వారిని దేవరకొండ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు బాధ్యులు అభినందనలు తెలిపారు.

## రామలింగంపల్లి-నరసమ్మ కుంట రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభం



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** మండలంలోని రామలిం గంపల్లి గ్రామం నుంచి నరసమ్మ కుంట వరకు రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపా యం కల్పించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు సర్పంచ్ మండల రేణుక శంకరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజు నాయక్, వార్డ్ మెంబర్లు హరికృష్ణ, ధర్మ, మహేందర్ రెడ్డి, శ్రీశైలం, మాజీ సర్పంచ్ రాములు నాయక్, మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహ, మాజీ వార్డ్ మెంబర్ బీరప్ప, బిఆర్ఎస్ నాయకులు మన్నెం లింగస్వామి, బంటు సత్తయ్య, మన్నెం శంకర్, ప్రశాంత్, భాస్కర్, బండారు లింగస్వామి, మైల ప్రశాంత్, మండల వెంకటయ్య, వారాల సాయిరెడ్డి, బండారు బుచ్చయ్య, గంగాదేవి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రెడ్డి మృతి పార్టీకి తీరని నష్టం

**ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**



**నూతనకల్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది సోమవారం ఏఎంసీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి దశ-దిన కర్మ లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు దామిని రమేష్ రెడ్డి,వెంకేపల్లి సర్పంచ్ యిమ్మడి జయకుమార్,ఇమ్మారెడ్డి మల్లారెడ్డి, ,మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోనుకునూరి సైదులు గౌడ్,బండపల్లి సాగర్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్,పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

**టిడిపి మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్**



**రామన్నపేట, (జనంసాక్షి):** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పైన వైఎస్ ఆర్సిపి నాయకుడు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాద ని టిడిపి మండల అధ్యక్షుడు మీర్జా ఫజల్ బేగ్ ఖండించారు. ఈ కార్యక్ర మంలో పోచబోయిన మల్లేష్ యాదవ్, బత్తుల సత్తయ్య, కట్ట మహేందర్, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మల జాతర హుండీ లెక్కింపు

**మూడు లక్షల 40 వేల 296 రూపాయల ఆదాయంలి**



**పెన్ పహాడ్ ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :** మండల పరిధిలోని గాజుల పలకపురం గ్రామ శివారులో కొండల మధ్య కొలువై ఉన్న గిరిజనుల ఆరాధ్య వనదేవతలైన సమ్మక్క సారలమ్మల జాతర గత నెల 28 నుండి 31 వరకు నిర్వహించగా జాతరకు సంబంధించిన కుండీలను సోమవారం ఆలయ కమిటీ చైర్మన్ బండి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న గౌడ్,మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, కుందూరి వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో లెక్కించారు కాగా ఈ హుండీ ఆదాయం మూడు లక్షల 40 వేల 296 రూపాయలు కానుకల రూపంలో అందినట్లు వారు తెలిపారు ఈ కానుకలను ఆలయ అభివృద్ధి కోసం ఖర్చు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నార బోయిన కృష్ణంరాజు,ఆలయ కమిటీ వైస్ చైర్మన్ మండాది పాపయ్య,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, కార్యదర్శి బచ్చలకూరి సైదులు, మాజీ ఉప సర్పంచ్ షేక్ జాన్ పాషా,దేవిరెడ్డి రాం రెడ్డి, చెన్న కృష్ణారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, షేక్ మాగ్దమ్మా, హిమాం పాషా, వీరారెడ్డి,బెల్లకొండ అంజయ్య,శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, నరేష్, అంజయ్య, శ్రీనివాస చారి, జానయ్య, బెల్లంకొండ గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు..

## కెమిస్ట్ డ్రగ్గిస్ట్ నూతన కమిటీ ఎన్నిక



**హాలియా ఫిబ్రవరి 2 (జనంసాక్షి) :** ఈరోజు హాలియా కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసి యేష న్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది ది హాలియా కెమిస్ట్రీ స్ అసోసియేషన్ అధ్యక్షునిగా మల్లు కృష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శిగా సాంబ శివరావు కోశాధికారిగా ఎంఏ రషీద్ జైన్ సెక్రెటరీగా పులిపాటి శ్రీనివా సరావు ఉపాధ్యక్షు లుగా పెద్దవూర నుంచి వీరయ్య నిడమనూరు నుంచి ప్రవీణ్ కుమార్‌ని నియమిం చుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి నల్గొండ జిల్లా అధ్యక్షులు అయిన సిహెచ్ పరమాత్మ కార్యదర్శి గోవర్ధను కోశాధికారి వెంకటేశ్వర్లు వీరి ఆధ్వర్యంలో మన కమిటీని ఎన్నుకోవడం జరిగింది /2/2/2026 నాడు ఎందుకు జరిగింది.

## పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):** సూర్యాపేట మున్సిపాలిటీ 25వ వార్డుకు చెందిన కాంగ్రె స్ పార్టీ నాయకులు కోడి శివ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థిగా తనకే అవకా శం ఇవ్వాలని కోరారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని అన్నారు. మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఉంటే తనకే కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం ఇచ్చేవారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపుని చ్చిన, పార్టీ ఆదేశాలను పాటిస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకే కౌన్సిలర్ అభ్యర్థిగా అవకాశం న్యాయం చేయాలని కోరారు.





# వానరాల పట్టివేత

**నూతనకల్ ఫిబ్రవరి 2(జనంసాక్షి)**

మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో కొంతకాలంగా వానరాల గుంపు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో సోమవారం వానరాలను బంధించి పట్టుకోవడం జరిగింది సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ మాట్లాడుతూ రైతుల పంట పొలాలు నాశనం కావడం, ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలు ఎత్తుకెళ్లడం,చిన్నారులు-వృద్ధులను భయాందోళనకు గురిచేయడం వంటి ఘటనలు పెరిగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది గ్రామ ప్రజల సమస్యను గుర్తించి వెంటనే అటవీ శాఖ అధికారులతో సంప్రదింపులు జరిపి వానరాల పట్టివేతకు చర్యలు చేపట్టాము. ప్రత్యేక బృందాన్ని గ్రామానికి పంపించి సురక్షిత బోనులు ఏర్పాటు చేసి ఎలాంటి హాని కలగకుండా 70 - 80 వానరాలను పట్టుకొని,పట్టుబడిన వానరాలను అటవీ ప్రాంతాలకు తరలించి విడిచిపెట్టనున్నట్లు ఆయన తెలిపారు. వానరాల బెడద తొలగడంతో గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొనగా, సర్పంచి చొరవపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న వార్డు మెంబర్లు పోడేటి సతీష్, ఉపేంద్ర, నాగరాజు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రైస్ మిల్లర్స్ అధ్యక్షుడికి“ తెర” ఆధ్వర్యంలో సన్మానం

**కోదాడ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి):**

తెర సాంస్కృతిక కళామండలి ఆధ్వర్యంలో ఇటీవలకోదాడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వోరుగంటి వెంకట బ్రహ్మం ను తెర ఘనంగా సన్మానించింది. తెర సాంస్కృతిక కళామండలి గౌరవ సలహాదారులుగా 25 సంవత్సరాలుగా సేవలందిస్తూ కవులను, కళాకారులను, రంగస్థల కళలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకెళ్ళుతున్న ఓరుగంటి వెంకట బ్రహ్మంరైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నిక కావడాన్ని కళామండలి హర్షాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగాతెర సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు వేముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.రైస్ మిల్లర్స్ అధ్యక్షునిగా రైతులకు,మిల్లు శ్రామికులకు, వ్యాపారులకు, లాభాలను చేకూర్చే విధంగా వారి ప్రస్థానం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. రంగస్థల కళలను, కళాకారులను ప్రోత్సహించడంలో వారు ఎప్పుడూ ముందుండాలని,పల్లె పదాలు, జానపద కళలను, హాస్యాన్ని, సందేశాన్ని ఇచ్చే రూపకాలకు ఎప్పుడూ వారు తోడుగా ఉన్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో “తెర” సాంస్కృతిక కళామండలి సభ్యులు షేక్ మీరా, షేక్ పీర్ సాహెబ్, పెద్దినేని రామారావు, కోలా శ్రీనివాసరావు, దర్శకులు తిరుప్, రచయిత సిరికొండ నరసింహారాజు, సంపెట వెంకట్, కందిబండ ఉపేందర్ రావ్ మొదలగు వారు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

**కనగల్లు, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**

మండలంలోని పగిడిమర్రి గ్రామంలో గత నాలుగు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీ రేణుక ఎల్లమ్మ, సీతారామ లక్ష్మణ ఆంజనేయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందామ సమేత ల కళ్యాణ మహోత్సవాన్ని వేదమంత్రోచనాల నడమ అర్చకులు భక్తుల కోలహాల తో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణ అనంతరం దేవతామూర్తులకు భక్తులు వడి బియ్యం, కట్నం కానుకలను సమర్పించుకొని తమ మొక్కలను తీర్చుకున్నారు సాయంత్రం దేవతామూర్తులను గ్రామ పురవీధుల గుండా రథోత్సవ కార్యక్రమాన్ని డబ్బు సప్పులతో నిర్వహించారు. మంగళవారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమం జరుగుతుందని ఉత్సాహ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగబెల్లి నాగమణి సైదులు, మాజీ సర్పంచ్ గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్ రెడ్డి రవీందర్, మాజీ ఎంపీటీసీ లు ఎర్ర మాద వెంకటరెడ్డి, ఎస్ వెంకట్ రెడ్డి, సింగం సత్తయ్య, సింగం మల్లేష్, సుంకి రెడ్డి కృష్ణారెడ్డి, కే అంజిరెడ్డి, కెసిఆర్, కేశవరెడ్డి, అర్చకులు గాదే ఉమామహేశ్వరరావు, పగిడిమర్రి కృష్ణయ్య, జానయ్య, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులు పుస్తకపఠనం అలవాటు చేసుకోవాలి



**సూర్యాపేట (జనంసాక్షి):** విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కెప్టెన్ డాక్టర్ వి.వెంకటేశు లు అన్నారు.సోమవారం ఆ కళాశాల సెమినార్ హాల్ లో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ జ్ఞానాన్ని మెరుగుపరుచుకొని,ఉత్తీర్ణత సాధించాలంటే పుస్తక పఠనం ఎంతగానో తోడ్పడుతుందని తెలిపారు.విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్లి కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.మరో గ్రంథాలయ ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్న సామాజిక వేత్తలను అభినం దించారు. అనంతరం జయహో పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ పుస్తక పఠనంతో మానసిక ఒత్తిడిని తగ్గించి మనసును ప్రశాంతంగా ఉంచుతుందని తెలిపారు.

# 26 వ వార్డ్ లో ఇంటింటి ప్రచారంలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

ఈ రోజు 26 వ వార్డ్ లో ఇంటింటి ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది. 26 వ వార్డ్ బిఆర్ఎస్ అభ్యర్థి చీమల రాజు ని గెలిపించాలని వార్డ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో మాజీ చైర్మన్ ఎనబోయినా ఆంజనేయులు , టౌన్ అధ్యక్షుడు ఆబోతుల కిరణ్ కుమార్ , బి ఆర్ ఎస్ పార్టీ టౌన్ సెక్రటరీ రచ్చ శ్రీనివాస్, వార్డ్ ఇంచార్జి సురేపల్లి రమేష్ , ఎస్సీ/ఎస్ టి విజిలెన్స్ కమిటీ మెంబెర్ కనీచనపల్లి నర్సింగ్ రావు ,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,సిపిఎం పార్టీ టౌన్ సెక్రటరి మాయ కృష్ణ గారు, వార్డ్ అధ్యక్షుడు దండు కృష్ణ ,గంధమల్ల మాతయ్య, దండు గిరి, మరియు కార్యకర్తలు, వార్డ్ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** . ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో వైద్యాధికారి డా. పున్నా.నాగిని విద్యార్థులకు కుష్టు వ్యాధి పైన అవగాహన కల్పించారు. వివక్షను అంతం చేయడం గౌరవాన్ని కాపాడటం అనే నినాదంతో స్పర్శ్ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, శరీరంపై స్పర్శ లేని రాగి రంగు మచ్చలు,కాళ్లు చేతులు తిమ్మిర్లు కలిగి ఉండడం ఏమైనా లక్షణాలు ఉన్నట్లయితే స్థానిక ఆశా కార్యకర్తలుకు,ఆరోగ్య సిబ్బందికి సమాచారం ఇచ్చినట్లయితే వారిని గుర్తించి నిర్ధారణ అయినట్లయితే వారికి ఎం టి డి చికిత్స విధానం ద్వారా వ్యాధిని నయం చేయవచ్చని తెలిపారు.అందరి సహకారముతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. తదుపరి విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. తదనంతరం 10 సం.నుంచి 15 సం.లు వయస్సు నిండిన విద్యార్థిని,విద్యార్థులకు ధనుర్వాతం, డిప్తీరియా వ్యాధులు రాకుండా టిడి వ్యాక్సిన్ ( ుఎబిజీనిబీబ,ఆతిజూష్ట్రబిష్ట్రవతీతిజీ) టీకాలు వేశారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి,( పధానోపాధ్యాయులు బట్టు.మధు, సిహెచ్ఓ సల్వాది.శ్రీనివాస్ ఆరోగ్య సిబ్బంది,నర్సయ్య, సునీత,నాగమణి, నాగేంద్ర, భూలక్ష్మి ఉపాధ్యాయులు,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా గ్రామ స్థాయి సమీక్ష సమావేశం



**మర్రిగూడ, ఫిబ్రవరి 2 (జనంసాక్షి)**

వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్యలు తలెత్తకుండా గ్రామ స్థాయి సమీక్ష సమావేశం.నల్లగొండ జిల్లా మర్రిగూడ మండల పరిధిలో అజ్జలాపురం, నర్సింహాపురం గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడటమే లక్ష్యంగా,సర్పంచ్ రొక్కం భాస్కర్ రెడ్డి,అధ్యక్షతన ఎంపీడీఓ సమక్షంలో విడబ్ల్యూఎస్సీ కమిటీతో సమావేశం నిర్వహించారు. గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా జల సేవ అంకాలన్ కార్యక్రమంలో భాగంగా నీటి లభ్యతను అంచనా వేసి,వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం,రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామంలో నీటి కొరత ఉన్న ప్రాంతాలను గుర్తించి,ఎక్కడైనా లీకేజీలు ఉంటే వెంటనే అరికట్టి,నీటి వృధాను అరికట్టాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్న మునయ్య, ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎంపీఓ రవికుమార్, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.